

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

8 పేజీలు | మంగళవారం 05 డిసెంబర్ 2023 | www.navatelangana.com

పోలింగ్ సరళిపై.. పోస్టుమార్టం



ఓడిన అభ్యర్థుల్లో అంతర్మథనం

- కార్యకర్తల తీరు పై సమీక్ష
- దెబ్బతీసిన అంశాలపై చర్చ
- సీనియర్లకు చేదు అనుభవం మిగిల్చిన ఫలితాలు
- కొంపముంచిన అతివిశ్వాసం



అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పలు పార్టీల నాయకులకు చేదు అనుభవాన్ని మిగిల్చాయి .జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఒక్క నియోజకవర్గం మినహా మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించింది. గెలుపొందిన అభ్యర్థులలో విజయ దరహాసం కనిపిస్తుంటే ఓటమిపాలైన అభ్యర్థుల్లో మాత్రం అంతర్మధనం మొదలైంది. ఓటమికి గల కారణాలపై అన్వేషిస్తున్నారు. అతి విశ్వాసం కొంపముంచిందా..? తమ ఓట్లు తమకు పడ్డాయా..? లేదా అనే మీమాంసలో పరాజితులు కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఓటమికి అసమ్మతి, డబ్బు, క్యాడర్ పాత్ర ఏమైనా ఉండి ఉంటుందా..? అనే దానిపై పోస్టుమార్టం మొదలైంది.

నవతెలంగాణ-సూర్యాపేట

రెండు నెలలు ఉత్కంఠగా సాగిన ఎన్నికలు ముగిశాయి. ఫలితాలు వెల్లడయ్యాయి. అధికార, విపక్షాల లో తప్పక గెలుస్తామని ధీమాతో ఉన్న అభ్యర్థులు ఓటమి పాలు కావడం... కష్టమనుకున్న అభ్యర్థులు విజయతీరాలకు చేరడం వెనక దోహదపడిన కారణాలు ఏమిటి..? మౌలికంగా పార్టీ క్యాడర్ సహకరించిందా లేదా అనే అంశాలపైనా అభ్యర్థులలో ఇటు రాజకీయవర్గాల్లో అంతర్మధనం మొదలైంది. ఎవరికి అంతుచిక్కని రీతిలో కొనసాగిన ఎన్నికల్లో ప్రచారం మొదలు ఫలితాల వరకు ఓటమి నాడి ఏమిటన్నది ఎవరికీ అంతుచిక్క లేదు. దాంతో ఇటు అధికార, విపక్షాల అభ్యర్థులను 'ఆల్ ఈజ్ వెల్' అన్న రీతిలో పరిస్థితులు కనిపించాయి. అయితే ప్రభుత్వ వ్యతిరేకత కలిసి రావడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, వ్యక్తిగత ఇమేజ్‌లు కలగలిపి జిల్లాలో ఫలితాలను ప్రభావితం చేయడం రాజకీయ విశ్లేషకులను సైతం నివ్వెరపోయేలా చేసింది. ఈ క్రమంలో జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్య భీకరపోరు నడిచిన విషయం తెలిసిందే. కొన్ని నియోజకవర్గాల్లో గెలుస్తారని భావించిన వారు ఓడిపోగా ఓడిపోతారని అనుకున్నవారు గెలవడం జరిగింది. ప్రధానంగా సూర్యాపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి,

మిగతా 7లో...



ప్రయివేటు ట్రావెల్ బస్సు దగ్ధం

- బస్సులోనే వ్యక్తి సజీవదహనం
- అద్దంకి నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై ఘటన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా పానగల్ సమీపంలోని అద్దంకి నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై ప్రయివేటు ట్రావెల్ బస్సు దగ్ధమై ఒకరు సజీవదహనమైన ఘటన సోమవారం తెల్లవారు జామున 2గంటల సమయంలో జరిగింది.

వివరాలు మెయిన్‌లో..



పింఛన్ డబ్బులు కాజేసిన పంచాయతీ కార్యదర్శి పోస్టాఫీస్ ఉద్యోగి

- డబ్బులు చెల్లించాలంటూ నమిల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట వృద్ధుల నిరసన

8లో...



ప్రజలు మార్పు కోరుకున్నారు

- నాయకులు, కార్యకర్తలు కన్నీటిపర్యంతం
- కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అభినందనలు
- ప్రజలకు ,కార్యకర్తలకు అండగా ఉంటాం
- పదేండ్లు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు
- భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

8లో...

నవతెలంగాణ
నల్లగొండ
మంగళవారం డిసెంబర్ 05, 2023 www.navatelangana.com

దేవరకొండలో కారుకు బ్రేక్

- దేవరకొండ ఖిల్లా కాంగ్రెస్ 'హస్త'గతం
- కేసీఆర్ సంక్షేమ పథకాలకు పట్టంకట్టని గిరిజనులు
- రవీంద్ర కుమార్‌పై భారీ మెజార్టీతో బాలునాయక్ గెలుపు



నవతెలంగాణ-దేవరకొండ

అందరూ అనుకున్నట్లుగానే దేవరకొండలో బీఆర్ఎస్ కారుకు బ్రేకులు పడి ఆగింది. దేవరకొండ ఖిల్లా కాంగ్రెస్ 'హస్త'గతం అయి కాంగ్రెస్ జెండా ఎగిరింది. నవంబరు 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా, దేవరకొండ నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. టిఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్‌పై సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ బరిలో నిలిచి 30,021 ఓట్ల మెజార్టీతో దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందారు. నియోజకవర్గం మండలాలైన దేవరకొండ, కొండ మల్లేపల్లి, చింతపల్లి, పీఏ పల్లి, డిండి ,చందంపేట, నేరేడు గుమ్మ మండలాల్లో2,51,622 ఓటర్లుండగా వీరిలో పురుషులు127,181 స్త్రీలు 1,24,425, థర్డ్ జెండర్ 16 మంది ఉన్నారు. 310 పోలింగ్ బూతులలో 2,12,593 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 84.49 శాతం ఓటింగ్ నమోదయింది .ఆదివారం ఈ ఎన్నికల ఫలితాలలో భాగంగా నేనా వత్ బాలు నాయక్ (కాంగ్రెస్)కి1,11,344, రమావత్ రవీంద్ర కుమార్(బి ఆర్ ఎస్)81,323,

కేతావత్ లాలు నాయక్ (బిజెపి)9,815, మూడ వత్ వెంకటేష్ (బి ఎస్ పి)4,017, నోటా కు1613, కేతావత్ బాబురాం (వి ఆర్ పి)627, కొర్ర లక్ పతి (సోషలిస్ట్ పార్టీ ఇండియా) 692,కేతావత్ రమేష్ బాబు (టి ఆర్ పి) 284,గూగు లోతు రవి నాయక్(డి ఎస్ పి) 244,ఈ. కిషన్ (స్వతంత్ర)299, కేలవత్ వశ్య (స్వతంత్ర)352, మూడ వత్ సీతారాం (స్వతంత్ర)856, రమావత్ గోపాల్ కృష్ణ (స్వతంత్ర)1354, వడ్యా శ్రీను (స్వతంత్ర)1061, ఓట్లు నమోదయ్యాయి . ఇలా మొత్తం 2,13,881 ఓట్లు లెక్కింపు కాగా బి ఆర్ఎస్ అభ్యర్థి రవీంద్ర కుమార్ పై 30,021 ఓట్ల మెజార్టీతో

సీపీఐ, టీడీపీ బలపరిచిన నేనావత్ బాలునాయక్ గెలుపొందారు. మొత్తం 23 రౌండ్లు లెక్కించగా మొదటి రౌండు నుంచి చివరి రౌండ్ వరకు ప్రతి రౌండ్ లోను బాలు నాయక్ ఆదిక్యత సాధించారు. ఏ రౌండ్ లోను రవీంద్ర కుమార్ కు మెజార్టీ రాలేదు. నియోజకవర్గంలోని చింతపల్లి మండలంలో 5,330, దేవరకొండ, కొండ మల్లేపల్లి మండలం లో7,384 దిండి 4,680, చందంపేట నేరేడు గుమ్మ మండలాల్లో 6,620, పిఏ పల్లి మండలంలో5,140 మెజార్టీ సాధించారు. స్వతంత్ర అభ్యర్థుల కన్న నోటాకు అధిక ఓట్లు వచ్చాయి. దేవరకొండ దిండి పీఏపల్లి మండలాల్లో బీఆర్ఎస్ పార్టీకి అధికంగా ఓట్లు వస్తాయని అనుకున్నప్పటికీ ఫలితాలు తారుమారై నియోజకవర్గంలోని 7 మండలాలలోనూ కాంగ్రెస్ అభ్యర్థి లెక్కింపులో ముందు ఉండడంతో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులలో ఆందోళన వ్యక్తం అయింది. ఆయా మండలాలలో బీఆర్ఎస్ పార్టీని తిరస్కరించినట్లు బహిర్గతమయ్యింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు రైతు బధు రైతు బీమా వృద్ధాప్య పింఛన్లు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ వంటి పథకాలను గిరిజనులు పుష్కరించి ఆదరించలేదు. బాలు నాయక్ గెలుపుతో గురువారం రాత్రి దేవరకొండ పట్టణం ,కొండమల్లేపల్లి, చింతపల్లి, పీఏ పల్లి, డిండి, చందంపేట, నేరేడు గుమ్మ మండల కేంద్రాల తోపాటు గ్రామాలలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచి, బాణసంచా పేల్చారు. బైకులతో ర్యాలీలు నిర్వహించారు. గ్రామ దేవతల వద్ద కొబ్బరికాయలు కొట్టి సంబరాలు నిర్వహించారు.

'ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం'



నవతెలంగాణ-చింతపల్లి

పదేళ్ల కేసీఆర్ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గౌని జంగయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య గౌడ్ అన్నారు. సోమవారం ఆయన చింతపల్లి మండలంలోని కురుమేడు గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని వారన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు చేయడంలో, దళిత బంధు ఇవ్వడంలో, ఎన్నో అక్రమాలు జరిగినప్పటికీ, ఇప్పటివరకు ఉన్న బీఆర్ఎస్ నాయకులపై ఎన్నో ఆరోపణలు ఉన్నప్పటికీ సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చకపోవడం రౌడీయిజం భూకబ్జాలు ఎక్కువయ్యాయని వీటన్నిటిని నియంత్రించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణలో నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్పారని ప్రభుత్వ ఉద్యోగులను కనీసం పట్టించుకోలేని అసమర్థ పాలన కెసిఆర్ అని వారన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో నేనావత్ బాలునాయక్‌కు 30 వేల మెజార్టీని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కార్యకర్తలకే చెందుతుందని, దేవరకొండ నియోజకవర్గం లో 8 మండలాల్లో అన్ని మండలాల్లో అత్యధిక మెజార్టీని అందజేశామని ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతూ, దేవరకొండ నియోజకవర్గం ను అన్ని విధాల అభివృద్ధి చేసే ఘనత హయాంలో బాలునాయక్ ఆధ్వర్యంలో జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య గౌడ్ మాంకాల సత్తయ్య, కాంగ్రెస్ మండల నాయకులు మరియు గౌడ గీత కార్మికుల సంఘం జిల్లా నాయకులు పడకండి మదర్ గౌడ్, గాధగోని వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపొందగా.. చిట్యాల పట్టణంలో గల కనకదుర్గ అమ్మవారి గుడి వద్ద గొడుగు అనిల్ కుమార్, నల్ల అశోక్ సోమవారం 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, చిట్యాల పట్టణ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, నాయకులు శేపూరి యాదయ్య, జిట్ట చంద్రకాంత్, అల్లే శ్రీహరి, కొమిడాల నర్సిరెడ్డి, బొబ్బల రామ్ రెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, సాగర్ల గోవర్ధన్, దేశపాక రాజేష్, నూనె



శ్రీకాంత్, బోడ శ్రీను, ఏర్పుల పరమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు జిట్ట బిక్షం, కొసనం అశోక్, పాల శివ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మాడుగులపల్లి

మాడుగులపల్లి గ్రామానికి చెందిన జాకంటి పెద్ద అంజయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, కట్ట సిద్ధార్థ రెడ్డి సోమవారం మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారితో పాటు వెంకన్న గౌడ్,అర్రురీ నరేష్, పింగల్ రెడ్డీ పాల్గొన్నారు.



మానవత్వం చాటిన బుసిరెడ్డి పౌండేషన్

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం, కొంపల్లి గ్రామవాస్తవ్యులు అయినటువంటి పగడాల బొబ్బిలి రెడ్డి మృతిచెందగా.. బుసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా సోమవారం భోజనాలు పంపించినట్టు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి కూడా సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి తెలిపారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవచ్చని కోరారు. ఈ సందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనదని అన్నారు. నలుగురిని ఆదరిద్దామనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన చిర్రగోని బక్కమ్మ దశదినకర్మ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తయ్య, కార్యదర్శి చిరగొని శ్రీశైలం, నాయకులు అంతటి రాజు, కాటం సత్తయ్య, పబ్బు గిరిప్రసాద్ మేడబోయిన సత్తయ్య, ఆకుల నగేష్, ఆరూరి నరసింహ, చిరగోని గణేష్, దొండ యాదయ్య, చిరగోని నరసింహ కూరాకుల సురేష్, గోలి నరేష్, శివ, వివేక్, బైకాని స్వామి ఇతర నాయకులు పాల్గొన్నారు.

కోదాడలో మండలాల వారిగా మెజార్టీ

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ నియోజక వర్గం లో మండలాల వారిగా కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు సాధించిన ఓట్ల వివరాలు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మోతే మండలం లో కాంగ్రెస్ కు17691 ఓట్లు, బీఆర్ఎస్ కు12159, మెజారిటీ కాంగ్రెస్ పార్టీ 5532 సాధించింది. మునగాల మండలం కాంగ్రెస్ కు 17493, బిఆర్ఎస్11276,మెజారిటీ కాంగ్రెస్ పార్టీ 6217 సాధించింది. చిలుకూరు మండలంలో కాంగ్రెస్ కు 16944, బీఆర్ ఎస్ కు9197, మెజార్టీ కాంగ్రెస్ పార్టీ 7747 సాధించింది.అనంతగిరి మండలంలో కాంగ్రెస్ కు 12865, బీఆర్ ఎస్ కు8168, మెజారిటీ కాంగ్రెస్ పార్టీ4697 సాధించింది. కోదాడ టౌన్ కాంగ్రెస్ కు 30666, బీ ఆర్ఎస్ కు 9430. మెజారిటీ కాంగ్రెస్ పార్టీ 21236 సాధించింది. కోదాడ రూరల్ కాంగ్రెస్ కు 16,655, టిఆర్ఎస్ 9095, మెజారిటీ కాంగ్రెస్ పార్టీ 7560 సాధించింది. నడిగూడెం మండలంలో కాంగ్రెస్ 11796, బిఆర్ఎస్ కు 7779, మెజారిటీ కాంగ్రెస్ పార్టీ 4017 సాధించింది.

సొంతూరులోనూ ప్రభావం నిల్..!

చిరుమర్తి లింగయ్య స్వగ్రామంలోనూ పడని బీఆర్ఎస్ ఓట్లు

నకిరేకల్ నియోజకవర్గంలో పోస్టల్ ఓట్లు ఇలా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ అసెంబ్లీ 2023 లో జరిగిన ఎన్నికల్లో నకరేకల్ నియోజవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య తన స్వగ్రామం అయినా బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో ప్రభావం చూపలేకపోయారు. కోమటిరెడ్డి సోదరుల స్వగ్రామం సైతంఈ ఊరు కావడంతో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంకు ఆ గ్రామ ప్రజలు పట్టం కట్టారు. ఆ గ్రామంలో బూత్ నెంబర్ 159లో చిరుమర్తి లింగయ్యకు 172 రాగా వేముల వీరేశంకు 315 కు ఓట్లు వచ్చాయి. వేముల వీరేశం కు 145 ఓట్ల మెజార్టీ వచ్చింది. బూత్ నెంబర్ 160లో చిరుమర్తి లింగయ్య కు 245 వేముల వీరేశం కు 532 ఓట్లు వచ్చాయి.వేముల వీరేశం కు 282 ఓట్ల మెజార్టీ



వచ్చింది. బూత్ నెంబర్ 161 లో చిరుమర్తి లింగయ్య కు 226 రాగ వేముల వీరేశంకు 339 ఓట్లు వచ్చాయి. 173 ఓట్లు మెజార్టీ వచ్చింది. బూత్ నెంబర్ 162 లో చిరుమర్తి లింగయ్య కు 189 రాగ, వేముల వీరేశం కు 278 ఓట్లు వచ్చాయి. 99 ఓట్లు అధికంగా వచ్చాయి. బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో వేముల వీరేశం 704 ఓట్లమెజార్టీ సాధించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి స్వగ్రామం నక్కలపల్లిలో సైతం వేముల వీరేశం హవా కొనసాగింది. చిరుమర్తి లింగయ్యకు 308 వేముల వీరేశంకు 659 ఓట్లు వచ్చాయి. 350 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి స్వగ్రామం లో జువ్విగుడెం లో సైతం వేముల వీరేశం కు మెజార్టీ లభించింది. చిరుమర్తి లింగయ్య 289 ఓటు రాగా, వేముల వీరేశంకు 529 ఓట్లు పోలయ్యాయి. 301 ఓట్ల మెజార్టీ వచ్చింది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుల ప్రభావంతో ప్రజాప్రతినిధుల గ్రామాల్లో సైతం మెజార్టీ వచ్చింది. నకిరేకల్ నియోజకవర్గంలో పోస్టల్ ఓట్లు ఇలా తెలంగాణ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌లు 1878 పోలయ్యాయి. అందులో బీఆర్ఎస్‌కు 365, కాంగ్రెస్ పార్టీకి 1355, సీపీఎం 23, బిజెపి 81, బీఎస్‌పి 41, ఇతరులకు 13 ఓట్లు పోలయ్యాయి.

కోదాడ మండలం కాంగ్రెస్ హస్తగతం

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ మండలం రౌండ్ రౌండ్ కు కాంగ్రెస్ పార్టీ మెజార్టీ చాటుకుంటూ హస్తగతం చేసుకుంది. కోదాడ మండల పరిధిలోని 16 గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్, బి ఆర్ ఎస్, దానికి సంబంధించిన మెజార్టీ వివరాలను అధికారులు వెల్లడించారు.

గ్రామము పేరు	కాంగ్రెస్	బీఆర్ఎస్	మెజార్టీ
అల్వాల్ పురం.	437.	276.	కాంగ్రెస్161
గుడిబండ	2048	1023	కాంగ్రెస్1025
అడ్లూరు	395	221	కాంగ్రెస్174
తొగర్రాయి	1177	963	కాంగ్రెస్214
ఎర్రవరం	607	422	కాంగ్రెస్185
రామలక్ష్మీపురం	481	391	కాంగ్రెస్90
బిఖ్యాతండా	613	279	కాంగ్రెస్334
గణపవరం	1609	1371	కాంగ్రెస్238
కూచిపూడి	1168	527	కాంగ్రెస్641
కూచిపూడితండా	302	152	కాంగ్రెస్150
కాపుగల్లు	2155	1093	కాంగ్రెస్1062
దొరకుంట	1863	432.	కాంగ్రెస్1431
చిమిర్యాల.	998.	320	కాంగ్రెస్678
మంగలితండా	433	261	కాంగ్రెస్172
నల్లబండగూడెం	1368	749	కాంగ్రెస్619
రెడ్లకుంట.	1005	615	కాంగ్రెస్390
మొత్తం	16659	9095	కాంగ్రెస్7564 (మెజార్టీ)



నిత్య దీపారాధనకు నూనె సమర్పణ

నవతెలంగాణ-చండూరు

స్థానిక శ్రీ మార్కండేయ, వెంకటేశ్వర స్వామి ఉభయ దేవాలయంలో నిత్య దీపారాధనకు సంబంధించి ఏడాదికి సరిపోను నూనెను ఏనుగు వారిగుడానికి చెందిన ఏనుగు వెంకటరెడ్డి సోమవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం, గుర్రం బిక్షమయ్య, గంజి శ్రీనివాసులు, రాపోలు ప్రభాకర్, రాపోలు జగదీశ్వర్, ఏలె శ్రీనివాసులు, రాపోలు సత్తయ్య, పూజారులు గుర్రం సత్యనారాయణ, చెరుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో కాంగ్రెస్ హవా

4697 మెజార్టీ సాధించిన కాంగ్రెస్ పార్టీ...

గత ఎన్నికలలో సైతం 160 పైచిలుకు మెజార్టీ...

మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌కు లీడ్

నవతెలంగాణ-కోదాడరూరల్

అంతగిరి మండలం కాంగ్రెస్ కంచుకోటగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికలలో 1600 పైచిలుకు కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించింది. ఈసారి కూడా అదే ఉత్సాహంతో, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు చేసిన పక్క ప్రణాళికతో 4697 ఓట్ల మెజార్టీ సాధించింది. అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న 19 గ్రామాలలో కూడా ప్రత్యర్థ పార్టీ టిఆర్ఎస్ కు ఎక్కడ లీడ్ రాలేదంటే కాంగ్రెస్ పార్టీ ఏ మేరకు తన ప్రభావాన్ని చూపిందో అర్థమవుతుంది.

గ్రామాల వారిగా కాంగ్రెస్ లీడ్.....

గొండ్రియల395, కొత్తగూడెం54 ఖానాపురం 229, చనుపల్లి- మెజార్టీ-24, పాలారం 122 (రంగయ్యగూడెంతో కలిపి), పాలారం తండా 163,త్రిపురవరం 287, వాయలసింగారం386, వసంతపురం262, కిష్టాపురం150,. మొగలైకోట 414, శాంతినగర్ 114, బోజ్జగూడెంతండా 142,. వెంకట్రాంపురం 463,. కొత్త గోల్ తండా 215, పాతగోల్ తండా- 191, లకారం80, అనంతగిరి 543, అమీనాబాద్ 463... కాంగ్రెస్ పార్టీ లీడ్ సాధించింది. అనంతగిరి మండలంలో కాంగ్రెస్ ప్రాబ్లం ఏ మాత్రం తగ్గలేదని ఆ పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి... ఇదే స్ఫూర్తితో రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో సైతం తమ సత్తా చాటుతామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



రిజర్వ్ ఈవీఎంలు కలెక్టరేట్‌కు తరలింపు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన రిజర్వ్ ఈవీఎంలను నల్గొండ కలెక్టరేట్ గోదాంలోకి తరలిస్తున్నట్లు తాసిల్దార్ ప్రసాద్ నాయక్ తెలిపారు. సోమవారం స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన 116 వి.వి ప్యాట్ లు, 77 సి యు, 147 బి యు బాక్స్ లను తరలించారు. ఆయనతోపాటు సిఐ రాజశేఖర్ ఉన్నారు.

గాదరి ఓటమికి కారణాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

గాదరి ఓటమికి కారణాలు నమ్మిన నాయకులే మోసం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరిన వాటిని గడపగడపకు తీసుకపోవటంలో పార్టీ కార్యకర్తలు ఫెయిల్యూర్. ఎమ్మెల్యే కేవలం ద్వితీయ శ్రేణి నాయకులను నమ్ముకొనటమే ప్రధాన కారణం.ఆ ద్వితీయ శ్రేణి నాయకులు మండలానికి ఒకరిద్దరూ ఉన్న ప్రజలపై వారిదే పెత్తనం చలాయించడం.సామాన్య ప్రజలు ఎమ్మెల్యేలు కలవాలంటే ద్వితీయ శ్రేణి నాయకులను కలవాల్సి రావడం ప్రజలకు ఇబ్బందిగా మారింది. మండలానికి ఒకరు ఇద్దరు నాయకులు వారే ఎమ్మెల్యేగా ఫీల్ అవుతూ జనాలను ఇబ్బంది పెట్టడం.దళిత బంధు. బీసీ బందు తదితర పథకాలు కొందరికి చేరడంతో మాకు ఎందుకు ఇవ్వలేదని వ్యతిరేకంగా ఓటు వేశారు.మేము దళితులను కాదా మా గ్రామానికి ఆరు మాత్రమే ఇచ్చి మమ్మల్ని మర్చిపోవడం ఎంతవరకు సబబు మేము ఓటు వేయమని బహిరంగంగానే చెప్పడం.మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాదిగలు రాకరాక మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం పట్ల మాదిగలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉండడం.ముఖ్యంగా గాదరి కిషోర్ స్థానికేతరుడు అనే పేరు ఉండడం. ముఖ్యంగా ఇసుక దందాలో గాదరి పేరు రావడం ముఖ్యం. దళారులను నమ్మి ముఖ్య నాయకులను మరిచి వారికి అనుకూలంగా వ్యవహరించడం. ఏది ఏమైనా గాదరి ఓటమికి అతని వెంట తిరిగిన నాయకులే ముఖ్య కారణం.



రామచంద్రు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చనగాని నగేష్ గౌడ్ తండ్రి రామచంద్రు అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, సీనియర్ నాయకులు చామల శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట గాదగోని కొండయ్య, పొల్లెగోని వెంకటేశ్వర్లు, మిర్యాల శేఖర్, సుధాకర్, సైదులు, శ్రీను, మల్లయ్య, ఏకలవ్య, యండి యూసుఫ్, రాజశేఖర్ గౌడ్, పందిరి సతీష్ ఉన్నారు.

'రాబోయే రోజుల్లో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయం'

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రాబోయే రోజుల్లో తెలంగాణలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రాయడం ఖాయమని చౌటుప్పల్ మండల బిఎస్పి అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ ధీమా వ్యక్తం చేశారు.చౌటుప్పల్ మండలంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈనెల 3న వెలువడిన రాష్ట్ర ఎన్నికల ఫలితాలలో బహుజన్ సమాజ్ పార్టీ సత్తా చాటుకుందని ఆయన అన్నారు. ప్రజలు మార్పు కోరుకోవడం తోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో గెలిచిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన బీఎస్పి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో ఉద్యమాలు చేస్తామని అన్నారు.బహుజన వాదాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని సుభాష్ చంద్రబోస్ చెప్పారు.బీఎస్పీ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉండడంతో ఫలితాలు తారుమారు కావడం జరిగిందన్నారు.ఎప్పుడైనా తెలంగాణలో బీఎస్పీ పార్టీ కింగ్ మేకర్ కావడం ఖాయమని తగరం సుభాష్ చంద్రబోస్ చెప్పారు.

తుంగతుర్తిలో తిరుగులేదనుకున్న
కారు ఎక్కడ బోల్తా పడింది?

- బీఆర్ఎస్ ఓటమికి కారణాలు ఏంటి?
- రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీకి, ఉస్మానియా ఉద్యమ నేతకు ఎదురు దెబ్బ
- సంక్షేమ పథకాలే కొంప ముంచాయా.. అవుననే అంటున్న పార్టీ శ్రేణులు




నవతెలంగాణ- తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గం చరిత్రలోనే భారీ మెజారిటీతో ఓడిపోయిన బిఆర్ఎస్ పార్టీకి కారుకులెవరు,అనేదానిపై నియోజకవర్గంలో సర్వత్ర చర్చనీయాంశ ౦మైంది,ఎక్కడ చూసినా భారీ మెజార్టీతో కారు పార్టీ ఓడిపోవడం ఏంటని కారు బోల్తా పడటానికి ముఖ్య కారణం ఏంటి అనేదానిపై పార్టీ శ్రేణులు, నాయకులు ఆత్మ పరిశీలన చేసుకుంటున్నారు.ముఖ్యంగా ఎన్నికలకు ముందు దళిత బంధు,బీసీ బందు,మైనార్టీ బందు, గృహలక్ష్మి,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,రైతు రుణమాఫీ ఇవన్నీ పూర్తిస్థాయిలో ప్రజలకు చేరకపోవడం బిఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమని చెప్తున్నారు. రైతుబంధు,బీసీ బందు,గృహలక్ష్మి, మైనార్టీ బందు తదితర పథకాలకు వందల సంఖ్యలో ప్రతి గ్రామం నుండి దరఖాస్తులు రాగా అందులో సర్పంచులు,ఎంపీటీసీలు,వారి బంధువులకు,మొదటి నుంచి పార్టీ చేసిన వారిని కాదని కొత్తగా పార్టీలో చేరిన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వడం. గ్రామం నుండి కేవలం 10 మందికి మాత్రమే పథకాలు వర్తింపజేయడంతో, మిగతా దరఖాస్తుదారులు మాకు ఎందుకు ఇవ్వరు అంటూ ప్రతి గ్రామంలో వ్యతిరేకత ఏర్పడింది.అంతేకాక దళిత బంధు పథకంలో తిరుమలగిరి మండలంతో సహా అనేక గ్రామాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు 30 శాతం మేర కమిషన్ తీసుకొని దళిత బంధు పథకాన్ని వర్తింపజేయడంతో వారు కూడా కారు పార్టీకి వ్యతిరేకంగా మారారు.అంతేకాక నియోజకవర్గంలో పలు మండలాల్లో అక్కడక్కడ నిర్మించిన డబుల్ బెడ్ రూములు లబ్ధిదారులకు కూడా పంచలేదు.దీంతో ఇవన్నీ శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మండలంలో అసంపూర్తిగా డబల్ బెడ్రూమ్ ఇల్లు నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తిస్థాయిలో నిర్మించాలని ఆలోచన కారు పార్టీకి లేకపోవడం ప్రధాన కారణం.అంతేగాక రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి తీరా ఎన్నికల ముందు 30 శాతం మేర రైతులకు రుణమాఫీ చేసిన మరో 70 శాతం మంది రైతులకు రుణమాఫీ చేయకపోవడంతో వారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారారు. రైతుబంధు పథకం ఇది భూస్వాములకు వరంగా మారిందని వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు ఎకరానికి 10000 చొప్పున లక్షల రూపాయలు వస్తున్నాయని,దీనివల్ల పేద రైతులకు లాభం లేదనేది జనం నాడి.నియోజకవర్గంలో ప్రతి మండలం నుండి నలుగురు ఐదు నాయకులను మాత్రమే నమ్మి ప్రతి విషయాలు వారితోనే చర్చించడం, ఎవరు ఏమి అడిగినా వారిని కలవాల్సిందిగా చెప్పడంతో వ్యతిరేకత ఏర్పడింది.సామాన్య కార్యకర్తలు ఎమ్మెల్యేను కలవాలంటే వీరి ద్వారానే వెళ్లాలి.ఎప్పుడు ఎక్కడ ఏ కార్యక్రమం నిర్వహించిన మండలంలోని ఆ నాయకులే ముందుంటారు, అన్ని వారే నడిపిస్తుంటారు ఇది చాలామంది కార్యకర్తలకు మింగుడు పడని విషయం.. ఇంకా ముఖ్యంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇసుక మాఫియా చేస్తూ,భూదందాలకు పాల్పడుతున్నాడనే విషయాన్ని తిప్పికొట్టడంలో ఫెయిల్ అయ్యారు.ముఖ్యంగా ఉద్యమ కాలంలో నియామకాల పేరుతో ఏర్పడిన రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ గాని, ఆశించిన స్థాయిలో ఉద్యోగాలు వేయకపోవడం.టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీలు,ఎన్నికల ముందు కాళేశ్వరం,మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటు,కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు కారు బోల్తాకు కారణాలుగా పరిగణించవచ్చు.

భువనగిరి ఎంపీ స్థానం ఖాళీ

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ అసెంబ్లీ స్థానం నుండి గెలుపొందడంతో ఆ స్థానానికి రాజీనామా చేసి స్పీకర్ కు పంపినట్లు సమాచారం. దీంతో భువనగిరి పార్లమెంటు నియోజ కవర్గం ఖాళీ అయింది. త్వరలోనే పార్లమెంట్ ఎన్నికలు రానున్న సమయంలో ఖాళీ అయిన స్థానంలో ఎన్నికలు నిర్వహించకపోవచ్చని పలువురు పేర్కొంటున్నారు.



వజ్రాన్ని వదులుకున్న భువనగిరి ప్రజలు

- చింతల వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గం ప్రజలు తీసుకున్న నిర్ణయం వజ్రాన్ని వదులుకున్న సామెత మాదిరిగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు ప్రజలు అవకాశం ఇచ్చారని దీంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అర్హులైన వారందరికీ ఆ సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లేటట్లు చేశారన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేస్తూ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్న వ్యక్తిని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు తన సొంత నిధులతో అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. గతంలో ఉన్న వేసవి నుండి మంచినీటి కొరత తీర్చడానికి వందలాది బోర్లు వేయించి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రజలు మార్పు కోరుకున్నారని వారి తీర్పును గౌరవిస్తున్నామన్నారు. సమిష్టిగా పనిచేసినా కాంగ్రెస్ వేవ్ రావడంతో విజయం సాధించలేకపోయామన్నారు. ప్రతిపక్ష నాయకులు కొందరు అనేక అబద్దాలు ప్రచారం చేశారన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు,మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ ఆతికం లక్ష్మీనారాయణ గౌడ్, గోదా శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేందర్ నాయక్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, కోళ్ల గంగాధర్ కౌన్సిలర్, జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్, దండబాయినా బాలరాజు,గాజుల నవీన్,శ్రీశైలం,సర్పంచ్ పాండు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి... ఎంపీపీ



- సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. సోమవారం మిర్యాల గూడ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు తమ ఎజెండాను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మీ, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీవో టీ.వీరారెడ్డి, ఏఈ సీహెచ్.ఆదినారాయణ, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మార్పునకు ఆదర్శం చిల్పకుంట్ల గ్రామం

- 2314 ఓట్ల పోలింగ్ కు 1012 ఓట్లు కాంగ్రెస్ మెజార్టీ

నూతనకల్: అతి తక్కువ ఓటు బ్యాంకు ఉన్న కాంగ్రెస్ పార్టీకి మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామం లో 2314 ఓట్లు పోలింగ్ లో 1012 ఓట్ల కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇవ్వడం మార్పుకు ఆదర్శమైన గ్రామమని మండల ప్రజలు భావిస్తున్నారు ఆ గ్రామం నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన వరకు, ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఈ సాధారణ ఎన్నికలలో 10 సంవత్సరాల పాలనలో విసుగు చెంది. స్థానిక, మండల బిఅర్ఎస్ నాయకుల ఒంటెద్దు పోకడ పై మార్పు కోరి మద్యానికి డబ్బులకు ప్రలోభ పడకుండా రాష్ట్ర ప్రభుత్వ మార్పుకు ఆదర్శంగా నిలిచారు. ఆ గ్రామం నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టుల కంచుకోట సమాజ మార్పు కోసం కమ్యూనిస్టులూ ప్రజ ఉద్యమాలు ఎన్నో చేసి ఇప్పటికీ ఎర్రజెండాను వదలకుండా ఉన్నారు ఈ ఎన్నికలో మాత్రం పార్టీ ఏదైనా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీని ప్రభుత్వా ఓడించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ వైపే అత్యధికంగా ఓట్లు వేసి ఆదర్శంగా నిలిచారు. ఆ గ్రామంలో సుమారు 2800 ఓట్లు ఉండగా 2314 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మందుల సామెల్ కి 1579 బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కు 567 బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్యకు 34 స్వతంత్ర అభ్యర్థులు. వీరపాపయ్య 23, ఇందిరా 7, బాలస్వామి 01, డి జానయ్య 04, నరసింహ 01, అనంతయ్య 08, రవీంద్ర కుమార్ 18 ,రవి ప్రసాద్ 13, మల్లయ్య 19, శేఖర్ 5, నోటా 23వచ్చాయి.



ప్రజల హృదయాలను గెలిచిన నాయకుడు బాలునాయక్

నవతెలంగాణ-చింతపల్లి

ప్రజల హృదయాలను గెలిచిన నాయకుడు బాలునాయక్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకు నాగభూషణం అన్నారు. సోమవారం ఆయన చింతపల్లి మండల కేంద్రంలోవిలేకరుల సమావేశం లో మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిచిన నాయకుడు బాలునాయక్ అని, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నేనున్నానంటూ స్పందించే ప్రజానాయకుడు బాలు నాయక్ అని, దేవరకొండ నియోజకవర్గం లో అన్ని మండలాల్లో ప్రజల మనసును తెలుసుకున్న వ్యక్తి బాలునాయక్ అని ఐదువేల మెజార్టీ ఇచ్చిన చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పూర్తిగా వివరించి కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

c
m
y
k

రౌండ్ రౌండ్‌కి మెజార్టీతో కాంగ్రెస్



- 58,172 ఓట్ల మెజార్టీతో పద్మావతి రెడ్డి గెలుపు

నవతెలంగాణ-కోదాడరూరల్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆదివారం జరిగిన ఎన్నికల లెక్కింపులో రౌండ్ రౌండ్ కి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి.. టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పై ఆదిక్యంలో కొనసాగారు. నియోజకవర్గంలో 241554 ఓటర్లు ఉండగా తమ ఓటు హక్కును 206676 ను వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పై వ్యతిరేకత తో జట్టు కట్టిన అసమ్మతి వర్గం , అవినీతి ఆరోపణల కారణంగా బంపర్ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి గెలిచారు. 19 రౌండ్లు సాగిన ఎన్నికల లెక్కింపు వివరాలు ఇలా ఉన్నాయి...

మొదటి రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 6044 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 4377 ఓట్లు నమోదయ్యాయి.

రెండవ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 5369 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 3468 ఓట్లు నమోదయ్యాయి.

మూడవ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 6278 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 4314 ఓట్లు నమోదయ్యాయి.

నాల్గవ రౌండులో
కాంగ్రెస్ పార్టీ కి 6448 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 4295 ఓట్లు నమోదయ్యాయి.

ఐదవ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 6252 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 4062 ఓట్లు నమోదయ్యాయి.

ఆరవ రౌండులో
కాంగ్రెస్ పార్టీ కి 6673 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 3881 ఓట్లు నమోదయ్యాయి.

ఏడవ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 7114 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 3859 ఓట్లు నమోదయ్యాయి.

ఎనిమిదవ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 7171 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 3775 ఓట్లు నమోదయ్యాయి.

తొమ్మిదవ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 6514 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 3832 ఓట్లు నమోదయ్యాయి.

పదవ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 5748 ఓట్లు నమోదు కాగా,
బీఆర్ఎస్ పార్టీకి 4203 ఓట్లు నమోదయ్యాయి.

11వ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 7034 ఓట్లు నమోదు కాగా,
బిఆర్ఎస్ పార్టీకి 3077 ఓట్లు నమోదయ్యాయి.

12వ రౌండులో
కాంగ్రెస్ పార్టీ కి 6848 ఓట్లు నమోదు కాగా,
బిఆర్ఎస్ పార్టీకి 1973 ఓట్లు నమోదయ్యాయి.

13వ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 7305 ఓట్లు నమోదు కాగా,
బిఆర్ఎస్ పార్టీకి 2055 ఓట్లు నమోదయ్యాయి.

14వ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 8499 ఓట్లు నమోదు కాగా,
బిఆర్ఎస్ పార్టీకి 2590 ఓట్లు నమోదయ్యాయి.

15వ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 7026 ఓట్లు నమోదు కాగా,
బిఆర్ఎస్ పార్టీకి 3470 ఓట్లు నమోదయ్యాయి.

16వ రౌండు లో
కాంగ్రెస్ పార్టీ కి 7561 ఓట్లు నమోదు కాగా,
బిఆర్ఎస్ పార్టీకి 4084 ఓట్లు నమోదయ్యాయి.

17వ రౌండులో
కాంగ్రెస్ పార్టీ కి 6466 ఓట్లు నమోదు కాగా,
బిఆర్ఎస్ పార్టీకి 3506 ఓట్లు నమోదయ్యాయి.

18వ రౌండులో
కాంగ్రెస్ పార్టీ కి 6351 ఓట్లు నమోదు కాగా,
బిఆర్ఎస్ పార్టీకి 4089 ఓట్లు నమోదయ్యాయి.

19వ రౌండులో
కాంగ్రెస్ పార్టీ కి 3309 ఓట్లు నమోదు కాగా,
బిఆర్ఎస్ పార్టీకి 2170 ఓట్లు నమోదయ్యాయి.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి 1,25,783 ఓట్లు సాధించగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ 67,611 ఓట్లు సాధించారు. దీంతో పద్మావతి రెడ్డి 58,172 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచారు.

అతివిశ్వాసమే బిఆర్ఎస్‌ను కొంపముంచింది

- మూడు పథకాల వల్ల మునిగిపోయారు
- వామపక్షాలతో అవగాహన ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి



నవతెలంగాణ-భువనగిరి

కెసిఆర్ అతి విశ్వాసమే బిఆర్ఎస్‌ను కొంపముంచింది కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగుతాడా లేక కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతాడా అన్న చర్చ జరిగిందే తప్ప తమ గెలుస్తామా లేదా అన్న చర్చ క్షేత్రస్థాయిలో చేర్చలేదు ఎంతసేపు సర్వేల మీద ఆధారపడి ముందుకు పోయారు దళిత బంధువు బీసీ బందు గృహలక్ష్మి పథకాలు వల్ల పార్టీ మునిగిపోయింది. ఈ పథకాల కోసం వేలాదిమంది వేచి చూస్తుంటే వీసమంతా ప్రజలకు అందలేదు. వామపక్షాలు టిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవడానికి పూర్తిస్థాయిలో అవకాశాలు ఇచ్చాయి మునుగోడు ఎన్నికల సందర్భంగా కేసీఆర్ స్వయంగా భారీ బహిరంగసభలో వామపక్షాలతో కలిసి రానున్న కాలంలో ముందుకు పోతామని ప్రకటించారు. దీంతో వామపక్షాలు కలిసి వెళ్దాం అనుకున్నాయి. ఎన్నికలు సమయం రాగానే తన మనసును మార్చుకున్నారు. ఒకటి రెండు మూడు గెలిచే వామపక్షాలతో పోయే బదులు బిజెపితో కలిస్తే రిజల్ట్ తారుమారైన 10 సీట్లు కలిసి వస్తారని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చని భావించారు. లోపాయకారిగా అవగాహన పెట్టుకున్నారు. బిజెపి పోటీ చేసే చోట పటిష్టమైన నాయకులను పోటీలోకి దింపలేదు. అందరిలాగానే గతంలో పోటీ చేసిన వారిని ప్రకటించారు. కామారెడ్డిలో బిజెపి అభ్యర్థిని గెలిపించడానికి తనే బరిలోకి దిగారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రకటించడంతోనే తెలంగాణ సెంటిమెంట్ కు కెసిఆర్ దూరమయ్యారు. కేసీఆర్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత తన నిర్ణయాన్ని ఏమి చెప్పకపోవడంతో ముందస్తుగా బిజెపితో లోపాయికారి అవగాహనను గ్రహించిన వామపక్షాలు తన అభిప్రాయాన్ని మార్చుకున్నాయి. బిజెపితో లోపాయకారి పొత్తు పెట్టుకున్నప్పటికీ బిజెపి సానుభూతిపరులు చేయి గుర్తుకే ఓటు వేశారు. టబిఆర్ఎస్ ఓడిపోతే కాంగ్రెస్ తర్వాత ప్రత్యామ్నయంతో పార్టీ ఉంటుందని బిజెపి నాయకులు భావించి బిఆర్ఎస్ చెవిలో పువ్వు పెట్టారు. సిపిఎం జాతీయస్థాయిలో ఇండియాకుటమిలో తమ ఉన్నామని అందులో భాగంగానే వివరణ ఇచ్చుకున్నారు. ఎన్నికలు అభ్యర్థులు ప్రకటించిన తర్వాత సిపిఎం సొంతంగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో అప్పుడు మెదక్ తో సహా పలు జిల్లాలో తమకు మద్దతు ఇవ్వాలని కేసిఆర్ హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇతరులతో సయోధ్య చేయడానికి ప్రయత్నించారు . మేము బరిలోకి దిగామని ఏమీ చేయలేమని సిపిఎం తమ నిర్ణయాన్ని వ్యక్తపరిచింది. పోల్ మేనేజ్మెంట్ లో పూర్తిగా విఫలమైంది కిందిస్థాయి నాయకులలో ఐక్యమత్యం లేకపోవడం అతివిశ్వాసం పార్టీని కొంప ముంచింది. నలగొండ ఉమ్మడి జిల్లాలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేసిన పార్టీ నాయకులు ఘోరంగా ఓడిపోయారు. వామపక్షాలతో అవగాహన కొలుచుకొని ఉంటే పది పదిహేను స్థానాలు గెలుచుకునే వారమని ఎమ్మెల్యే అభ్యర్థులు కేటీఆర్ దృష్టికి తీసుకుపోయినట్టు సమాచారం.

రాజగోపాల్ రెడ్డికి చౌటుప్పల్ మండలంలో భారీ మెజారిటీ



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మునుగోడు నియోజకవర్గం నుంచి 39 అభ్యర్థులు బరిలో నిలిచారు.ప్రధానంగా నాలుగు జాతీయ పార్టీల నుండి అభ్యర్థుల మధ్యలో పోటీ ఉన్న మాట వాస్తవమే. డిసెంబర్ 3న వెలువడిన ఫలితాలలో చౌటుప్పల్ మండలం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి భారీ మెజారిటీ ఇచ్చినది. చౌటుప్పల్ రూరల్ లో 45 బూతులు చౌటుప్పల్ మున్సిపాలిటీ 27 బూతులు ఉన్నాయి. చౌటుప్పల్ రూరల్ మున్సిపాలిటీ కలుపుకొని 72 బూతులు ఉన్నాయి. చౌటుప్పల్ మండలం మొత్తం కలుపుకొని 62,869 ఓటర్లు ఉన్నారు. 58,153 మంది ఓటును వినియోగించుకున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి 25,370 ఓట్లు వచ్చాయి.భారాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి 18,069 ఓట్లు పడ్డాయి. భాజపా అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డికి 11,339 ఓట్లు వచ్చాయి. సిపిఎం పార్టీ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డికి 1000 ఓట్లు వచ్చాయి. చౌటుప్పల్ మండలం నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి 7,301 భారీ మెజార్టీ ఇచ్చింది. 2022 నవంబర్ 3న జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కంటే తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి చౌటుప్పల్ మండలంలో లీడ్ వచ్చినది. 2018 సాధారణ ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి చౌటుప్పల్ మండలం మంచి జడ్పిటిసి, ఎంపీటీసీలు,కౌన్సిలర్లు అత్యధికంగా గెలిచారు.



పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దు

నవతెలంగాణ-మునగాల

రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓటమి పాలైన నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు ఎవరు కూ డా అధైర్యపడవద్దని ఆ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు తొగరు ర మేష్ మునగాల సింగిల్ విండో చైర్మెన్ కందిబండ సత్యనారాయణతో కలసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యా ప్తతం గా ప్రజలు మార్పు కోరుకోవటంతో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైందని చెప్పారు. ఎన్నికల్లో ఓడినా నిరంతరం ప్రజల వెంటే వుంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి కష్టపడిన ప్రతి ఒక్కరికీ ధన్య వాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం అభివృద్ధి విషయంలో తమ పార్టీ సహకరిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే ఉ త్తమ్ పద్మావతి కి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సమావేశంలో తాడువాయి పీఏసీఎస్ చైర్మెన్‌తొగరు సీతారాములు, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వీరం రెడ్డి లింగారెడ్డి,కొంపెల్లి వీరబాబు, ఏను గుల నాగేశ్వరరావు, ఎస్కే సైదా, నవీన్ రెడ్డి,గవిని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం సంతోషదాయకం



నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడం సంతోషదాయకమని యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ మక్తాల నర్సింహాగౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యేగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడం పట్ల సోమవారం చౌటుప్పల్ కోర్టులో నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలకు న్యాయవాదుల తరపున శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నర్సింహారెడ్డి, ప్రధానకార్యదర్శి పాల పరమేశ్, న్యాయవాదులు ఎస్ఆర్.బిక్షపతి, పిట్టల బిక్షమయ్య, ముత్యాల సత్తిరెడ్డి, మంచాల శంకర్, నర్సింహా, శ్రీనివాస్, సత్యనారాయణ, నాగరాజు, మేడిపల్లి సత్యం, మంచాల శంకరయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
యాదాద్రి భువనగిరి
మంగళవారం | డిసెంబర్ 05, 2023 | www.navatelangana.com

మునుగోడు లో మతోన్మాదానికి తావు లేదు



మునుగోడు లో మతోన్మాదానికి తావు లేదు
సెక్యులర్ పార్టీలనే నమ్మిన ప్రజలు
నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గం లో మతోన్మాద బిజెపి కి తావులేదు.ఇప్పటివరకు నిర్వహించిన ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు సెక్యులర్ పార్టీలైన కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అభ్యర్థులను మాత్రమే గెలిపించారు. మతోన్మాద బీజేపీని మూడో స్థానానికే పరిమితం చేశారు.1967లో ఏర్పాటైన ఈ నియోజకవర్గంలో 13 సార్లు జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆరుసార్లు కాంగ్రెస్,ఐదుసార్లు సిపిఐ, రెండు పర్యాయాలు టిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులను గెలిపించారు.2014,2018 లలో నిర్వహించిన ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గంగిడి మనోహర్ రెడ్డి,2022 ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, 2023 ఎన్నికల్లో చలమల కృష్ణారెడ్డి పోటీలో ఉన్నప్పటికీ ప్రజలు నమ్మలేదు.ఆ పార్టీనీ నియోజకవర్గంలో మూడో స్థానంలోనే ఉంచారు.8నుంచి15 శాతం ఓట్లు వేయలేదు. 2023 ఎన్నికల్లో సైతం బిజెపిని మూడవ స్థానానికే చేశారు.సీపీఐ(ఎం) తమ పార్టీ అభ్యర్థిని బరిలో నిలిపినప్పటికీ మునుగోడులో బిజెపి ని ఓడించేందుకు.శక్తి సామర్థ్యాలు, సెక్యులర్ భావాలు కలిగిన పార్టీలకు వామపక్షాలు మద్దతు ఇస్తున్నాయి.1967, 1972,1978,1983,1999 లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పాల్వాయి గోవర్ధన్ రెడ్డిని, 2018 లో కాంగ్రెస్ పార్టీకి చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించారు.దీంతో ఆరు పర్యాయాలు సెక్యులర్ భావాలు కలిగిన కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు.1985,1989,1994లో సిపిఐ పార్టీకి చెందిన ఉజ్జిని నారాయణరావు,2004 లో పల్ల వెంకట్ రెడ్డి,2009లో ఉజ్జిని యాదగిరిరావు వామపక్ష భావాలు కలిగిన సిపిఐ అభ్యర్థులు ఐదు పర్యాయాలు గెలుపొందారు. 2014లో సెక్యులర్ భావాల టిఆర్ఎస్ పార్టీ కి చెందిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందారు.2022 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్కు రాజీనామా చేసి బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించడంతోపాటు మతోన్మాద బిజెపిని అడ్డుకునేందుకు వామపక్ష పార్టీలు అప్పటి అధికార పక్షమైన బీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చి బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించారు. 2023 ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీ చేసిన చలమల కృష్ణారెడ్డిని నియోజకవర్గ ప్రజలు నమ్మలేదు ఆయన మూడో స్థానం అందుకే పరిమితమయ్యారు.

మునుగోడు .నియోజకవర్గం నుండి గెలుపొందిన వారు
సంవత్సరం గెలుపొందిన అభ్యర్థులు
2023 కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (కాంగ్రెస్)
2022. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (బీఆర్ఎస్)
2018 కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (కాంగ్రెస్)
2009 ఉజ్జని యాదగిరిరావు (సిపిఐ)
2004 పల్లా వెంకటరెడ్డి (సిపిఐ)
1999 పాల్వాయి గోవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్)
1994 ఉజ్జిని నారాయణరావు (సిపిఐ)
1989 ఉజ్జిని నారాయణరావు (సిపిఐ)
1985 ఉజ్జిని నారాయణరావు (సిపిఐ)
1983 పాల్వాయి గోవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్)
1978 పాల్వాయి గోవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్)
1972 పాల్వాయి గోవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్)
1967 పాల్వాయి గోవర్ధన్ రెడ్డి(కాంగ్రెస్)
. చిన్న కొండూరు నియోజకవర్గం నుండి గెలుపొందిన అభ్యర్థులు
1965 ఉప ఎన్నికల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కాంగ్రెస్
1962 కొండవీటి గుర్నాథ్ రెడ్డి (సిపిఐ)
1957 కొండా లక్ష్మణ్ బాపూజీ (కాంగ్రెస్)
1952 కే వెంకటరామారావు(పిడిఎఫ్)
. బిజెపికి అడుగడుగునా అడ్డగింతలే

యువకుడు అనుమానస్పద మృతి



నవతెలంగాణ-రామన్నపేట

యువకుడు అనుమానస్పదంగా మృతి చెందియున్న మృతదేహం మండల కేంద్రంలోని రైల్వే పట్టాలపై ఆదివారం రాత్రి లభించింది. రైల్వే పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భోగారం గ్రామానికి చెందిన చిల్లర వెంకటరమణ (17) హైదరాబాదులోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నారు. సెలవులు ఉండడంతో మూడు నాలుగు రోజుల క్రితమే గ్రామానికి వచ్చారు. ఆదివారం సాయంత్రం వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పశువుల నుండి పాలు తీసుకొని ఇంటికి వచ్చి సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు బయటకు వెళ్లారు. రాత్రి 11 గంటల వరకు ఇంటికి రాకపోగా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రామన్నపేట సమీపంలోని రైల్వే పట్టాలపై మృతదేహం ట్రాక్ మెన్ కు కనిపించడంతో రాత్రి రెండు గంటల ప్రాంతంలో రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సహకారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంకటరమణ మృతి పట్ల తమకు అనుమానం ఉన్నట్లు రైల్వే పోలీసులకు మృతుడి తండ్రి నరసింహ ఫిర్యాదు చేసినట్లు రైల్వే ఎస్సై తాళకమ్మ తెలిపారు. కేసు నమోదు చేసుకొని స్థానిక పోలీసులకు ఈ కేసును బదిలీ చేసినట్లు ఆమె తెలిపారు.

ఉపాధి కల్పనకు దరఖాస్తుల ఆహ్వానం

కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్
నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని బంజారాహిల్స్ పరిధిలోని కృషి ఐ.టి.ఐ లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ అభ్యర్థులు పదవ తరగతి చదువుకుని మరియు పదవ తరగతి ఫెయిల్ అయిన వారు మాకు మా చదువుకు ఉద్యోగాలు రావు అని అనుకుంటున్న ఈ తరుణంలో నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారి ప్రోత్సాహంతో మరియు టెక్స్ అకాడమీ హైదరాబాద్ వారి సహకారంతో కృషి ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు లియజేశారు. వాత్సల్య గ్రూప్ సంస్థలు, భువనగిరి టెక్స్ అకాడమీ హైదరాబాద్ వారి యొక్క సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగమేళా డిసెంబరు 7 న జరుపబడును అని టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు కానీ లేదా అనుత్తీర్ణులైన వారికి కానీ ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలూ కల్పిస్తామని పేర్కొన్నారు. పేర్ల నమోదుకు 8341987398ఫోన్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం జాల గ్రామంలోని సెయింట్ జెకరియస్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం ప్రిన్సిపల్ ఎ. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కంప్యూటర్ ల్యాబ్ ను గ్రామ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి



నవతెలంగాణ-వలిగొండరూరల్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని నాగారంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగారం గ్రామానికి చెందిన గోళ్ల దశరథ ఆదివారం గుర్తు తెలియని లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుంది

ఫీల్డ్ అసిస్టెంట్‌కు రాజీనామా చేశాను
ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం గౌరవ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి
నవతెలంగాణ-భువనగిరిరూరల్



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని చేయకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్‌గా రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారం చేసినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం గౌరవ అధ్యక్షులు భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎంతో మందికి ఉపాధిని ఉపాధి కల్పిస్తున్న తెలంగాణలో, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నీ పర్మినెంట్ చేస్తాము అని చెప్పి ఇంటికే పరిమితం చేసారు 29 నెలలు కరోనా కాలములో మంత్రుల కాలు మీద పడి మొక్కిన కనికరించని ప్రభుత్వం కనికరించలేదన్నారు. భువనగిరి మండలం వడపర్తి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా రాజీనామా చేసి, అనిల్ కుమార్‌రెడ్డి కోసం గ్రామంలో నవంబర్ 15 నా నేను పార్టీకి పని చేసిన 15 రోజులూ ఎంతో సంతోషముగా ఉందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను, ఏ ఉద్యోగిని అయిన చిన్నా చూపు చూడటం, వారీ ఓట్లు మాకు అవసరంలేదని అని అహంకారం మాటలు బీఆర్ఎస్ ఓటమికి నిలువెత్తు నిదర్శనమన్నారు.

క్రీడాకారులు ఏకాగ్రతతో పట్టు సాధించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



క్రీడాకారులు ఏకాగ్రతతో క్రీడల పై పట్టు సాధించాలని ,జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో నవంబర్ నెలలో స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ఆలేరు క్రీడా మైదానంలో జరిగిన మహిళ కబడి సెలెక్షన్లో ఎన్నికైన జట్టు ఈనెల నాలుగు, ఐదు ,ఆరు తేదీలలో నిజామాబాదు జిల్లాలో బుస్సా గ్రామంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకి పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారుల జట్టుకి వీడుకోలు తెలిపారు. జట్టుకు క్రీడాదుస్తులు బుర్ర మహేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ఆలేరు ఎస్ఎచ్ఓ, జి. వెంకట శ్రీను ఆలేరు పట్టణంలో సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపవద్దని, ముగ్గురు వ్యక్తులు ఒకే వాహనంపై ప్రయాణించవద్దని వాహనదారులకు సూచించారు. ఆలేరు పట్టణ, మండల ప్రజలు గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. దొంగతనాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం చేశామని చెప్పారు. పేకాట, హుక్క నిషేధంపై కఠినంగా అమలుచేస్తున్నామన్నారు.



బీర్ల ఐలయ్య గెలుపు పట్ల హర్షం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సిపిఐ కార్యవర్గ సభ్యులు గొల్లూరు రాజయ్య మాట్లాడుతూ నియోజకవర్గ మండల ప్రజలకు ధన్యవాదాలు చెబుతూ సహకరించిన సిపిఐ కాంగ్రెస్ నాయకులకు అఖిలపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం నాయకులు మాజీ డైరెక్టర్ నాయక్ గౌరబక్కయ్య కేదారి గౌడ్ సత్తిరెడ్డి జయరాములు కిష్టయ్య బిక్షపతి కిరణ్ మూల సత్తయ్యలు పాల్గొన్నారు.

పోలింగ్ సరళిపై.. పోస్టుమార్టం

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, బిజెపి అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు ల మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. ఈ క్రమంలో మితిమీరిన ధన ప్రవాహం జరిగిన గెలుపుపై చివరివరకు పెట్టుకున్న అంచనాలు వమ్ము కావడంతో దామోదర్ రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు లలో నిర్వేదం కనిపిస్తుంది. ప్రధానంగా మొదటి నుండి కూడా పట్టణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిల మధ్యనే పోటీ ఉంటుందని అందరు భావించారు.తీరా లెక్కింపు తో జగదీష్ రెడ్డి, దామోదర్ రెడ్డి ల మధ్యనే ఓట్ల పోరు కొనసాగింది.దీంతో కౌంటింగ్ లెక్కింపులో నరాలు తెగే ఉత్కంఠ ఏర్పడింది. ఇద్దరి మధ్య కూడా పోటీ నువ్వా నేనా అన్నట్లు గా ఉత్కంఠ గా సాగింది. చివరికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపులో కూడా ఉత్కంఠ ఏర్పడింది.ఈ నేపథ్యంలో జగదీష్ రెడ్డి కి 75136 ఓట్లు రాగ దామోదర్ రెడ్డి కి 70531 ఓట్లు, సంకినేని కి 40398 ఓట్లు వచ్చాయి.చివరికి జగదీష్ రెడ్డి 4605 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. చాప కింద నీరులా జగదీష్ రెడ్డి కి బలమైన క్యాడర్ తో పాటు అభివృద్ధి అంశాలు, ప్రజలతో మమేకం కలిసి వచ్చి సైలెంట్ ఓటింగ్ పడటంతో కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రెడ్డి, బిజెపి అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరావు లకు ఊహించని దెబ్బ కొట్టారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా ఈ ఎన్నికలను దామోదర్ రెడ్డి, సంకినేని కు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎన్నికల్లో విజయం సాధించకపోతే రాజకీయ జీవితానికి దాదాపుగా తెర పడినట్లేనని భావించిన వారు "నువ్వా నేనా" అన్న రీతిలో పోరాడి ఓటమి పాలయ్యారు.కాగా 500 రూపాయలే తమ కొంపముంచిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధినాయకత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.2000,3000 పంచిన బిజెపి కి గ్రాఫ్ లేకపోవడంతో సంకినేని కి మూడవ సారి కూడా పరాభవం తప్పలేదు. ప్రస్తుతం వారి పరిస్థితి జీవన్మరణ సమస్యగా మారింది. ఈ క్రమంలో ఇరు పార్టీలు జరిగిన లోపాలపై కార్యకర్తలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో మొదటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు గెలుస్తాడని ప్రచారం నడిచింది. బి.ఆర్.యస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ కి వ్యతిరేకత ఉందని గెలుపు తథ్యమని భావనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది. కాగా ఊహించిన విధంగానే గాదరి కిషోర్ కుమార్ కు 78441 ఓట్లు రాగ సామేలు కు 129535 ఓట్లు సాధించి 51094 మెజారిటీ తో గాదరి పై విజయం సాధించారు. దీంతో గాదరి కిషోర్ ఖంగుతిన్నారు. ఈ క్రమంలో ఆయన ఓటమిపై పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిసింది. ప్రధానంగా పార్టీలోని కొంతమంది నాయకుల తీరుతో పాటు గ్రామాలలో మండలాలలో ఓట్లు పడక పోవడం పట్ల ఆయన అనుమానిస్తున్నారు. పార్టీలో ఉంటూనే కోవర్టులుగా పనిచేశారని అంచనాకు ఆయన వచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా కోదాడలో మాత్రం మొదటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పద్మావతి గెలుపు సునాయాసం అని అందరు భావించారు. కాగా బి.ఆర్.యస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గట్టి పోటీ ఇచ్చారు. దీంతో కౌంటింగ్ లెక్కింపులో ఇద్దరి మధ్య కూడా పోటీ సాగింది. ఈ క్రమంలో పద్మావతి కి 125732 ఓట్లు రాగ మల్లయ్య కు 66950 ఓట్లు రావడం జరిగింది. దీంతో పద్మావతి 58782 ఓట్ల మెజార్టీ సాధించి విజయం సాధించారు. బొల్లం మల్లయ్య ఓటమిపై నిర్వేదానికి గురయ్యారు.పార్టీలో తలకు మించిన అసమ్మతి తన ఓటమికి కారణాలు గా ఆయన భావిస్తున్నారు. కాగా కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఆయన ప్రకటించారు. ఇకపోతే హుజూర్నగర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ల మధ్య పోరాటం జరిగింది. ఇరువురి మధ్య ఓట్ల లెక్కింపులో పోటీ ఆసక్తిగా కొనసాగింది.ఉత్తమకుమార్ రెడ్డి కి 116707 ఓట్లు రాగ సైదిరెడ్డి కి 71819 ఓట్లు రావడం తో 44888 ఓట్ల భారీ మెజార్టీతో ఉత్తమ్ గెలుపొందిన విషయం విధితమే. మెజార్టీ ప్రజాప్రతినిధులు అసమ్మతి గళం విప్పడంతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరడం,భూ మాఫియా తదితర సమస్యలు సైదిరెడ్డి ఓటమికి కారణంగా మారాయని పార్టీ భావిస్తోంది. ఈ రకంగా జిల్లాలో అభ్యర్థుల గెలుపోటములపై ఆయా పార్టీలు సమీక్షలతో బిజీబిజీగా మారారు. ఊహించిన దాని కంటే కూడా అంచనాలు తారుమారు కావడంతో మునుముందు ఐదు సంవత్సరాల పాటు ఏ విధమైన ప్రణాళికలు రూపొందించుకొని ముందుకెళ్లాలనే దానిపై పార్టీలు,ఓటమి చెందిన అభ్యర్థులు విశ్లేషణలు జరుపుకుంటున్నారు.

బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లోనే ఉంటూ అండగా నిలవాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలలోనే ఉంటూ ప్రజలకు అండగా నిలవాలని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సూచించారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ తిరు నగర్ భార్గవ్ తో కలిసి ఆయన మాట్లాడారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించామని నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక చేసే అభివృద్ధిపై టిఆర్ఎస్ శ్రేణులు దృష్టి సారించాలని తెలిపారు వారి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలతో కలిసి ఎండగొట్టాలని సూచించారు. ఒక ఓటమితో కృంగిపోకుండా ముందుకు సాగాలని సూచించారు కార్యకర్తలు ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చినా స్థానికంగా ఉంటూ ఉండగా ఉంటానని హామీ ఇచ్చారు నియోజకవర్గ మండల గ్రామ స్థాయి నాయకులందరూ ఎప్పటిలాగే పార్టీ పటిష్టత కోసం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పెద్ది శ్రీనివాస్ గౌడ్, నల్లమోతు సిద్ధార్థ ,పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రజల ఎదురుచూపు

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీగా జరిగిన 2023 ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీని సంతృప్తినిచ్చాయనే చెప్పవచ్చు.. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాల్సి ఉంది. హామీల హమాలుతో ప్రజలను సంతృప్తి పరచాల్సి ఉంది. ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అత్యధికంగా 50 వేల మెజార్టీతో గెలుపొందిన, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు గడపగడపకు అందేలా చూస్తానంటున్నారు. రైతులకి రైతు భరోసా, రైతులకు, కౌలు రైతులకు ఏడాది ఎకరానికి 15 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకి 12 వేలు, వరి పంటకి క్వింటాలు కు 500ల బోనసు,ప్రతి కుటుంబనికి 200 వందలఉచిత విద్యుత్, ఇళ్లు లేని వారికి, ఇంటి స్థలనికి 5 లక్షలు, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, విద్యార్థులకు 5 లక్షల చొప్పున విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలోనూ తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయుట , పెన్షన్ రూపాయలు 4 వేల పెంపు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందజేత హామీలు ముఖ్యంగా ఉన్నాయి. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు పీడి యక్ట్ హమల్ కానుంది. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ధరని పోర్టల్ రద్దుకానుంది. దివ్యాంగుల 6000 పెన్షన్ అమలు కానుంది. కాలేశ్వరం అవినీతి పై సిట్టింగ్ జడ్జితో విచారణ, మహిళా సంఘాలకు పవలవడ్డీ రుణాలు, నిరుద్యోగులకి మెగా డీఎస్సీ, విద్యార్థులు ఫ్రీ ఇంటర్నెట్ అమలు కొరకు ఎదురు చూస్తువున్నరు.ఖమ్మం ,ఆదిలాబాద్ జిల్లాలలో నూతన విశ్వవిద్యాలయాల పాటుతో యాదాద్రి భువనగిరి జిల్లా, నియోజకవర్గంలోని విద్యార్థులకు ఉన్నత విద్య మరింత అందుబాటులోకి రానుంది. ధరణి స్థానంలో, భూమాత పోర్టల్ వచ్చినట్టఐతేభూ సమస్యలు పరిష్కరించబడతాయి. కొత్త రేషన్ కార్డుల జారీకి కాంగ్రెస్ ప్రభుత్వంశ్రీకారం చుడితే నియోజకవర్గం లోని నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు హామీని నిలబెట్టుకోవాల్సి ఉంది. రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ఉపాధి కొరకు దాదాపు 5000 మంది నిత్యం ట్రైన్ల ద్వారా, బస్సుల ద్వారా హైదరాబాదు వెళ్లి వస్తుంటారు. వారికి ఉపాధి అవకాశాలు పెంపొందించాల్సి ఉంది. ఐదు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సిన పి ఆర్ సి, పెంపు సకాలం జరగకపోవడంతో అసంతృప్తిగా ఉన్న పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాల్సి ఉంది.

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో

అభివృద్ధి పనులు మొక్కుబడిగా సాగడం, ప్రభుత్వ కార్యాలయాలు ఇతరుల ప్రాంతానికి తరలించడం 100 పడకల ఆసుపత్రి డిమాండ్ ఉండగా 30 పడకల ఆసుపత్రిని 15 పడగల కుదించడం తో అఖిలపక్షాల ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కొరకు అనేక పర్యాయాలు ధర్నాలు, రాస్తారోకోలు రిలే దీక్షలు నిర్వహించారు. సమస్యలు పరిష్కరనికికృషి చేయాల్సి ఉంది.2018 జూన్ సంవత్సరంలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కు ప్రభుత్వం సుముకంగా ఉందని మాజీ శాసనసబ్యూ రాలు గొ%శీ%గిడి. సునీత చెప్పినప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదు. గంధమాల రిజర్వాయర్ నిర్మాణం, ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ వివిధ రాజకీయ పక్షాలు దీక్షలు, ధర్నాలు నిర్వహించాయి.ఈ అంశాలన్నీ కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి, బీర్ల. ఐలయ్య గెలుపు కు కలిసి వచ్చయనే చెప్పాలి. హామీల హమాలు కోసం తజా ఎమ్మెల్యే బిర్లా. ఐలయ్య పనిచేయాల్సి ఉంది.

ఆరు గ్యారెంటీ స్కీములు గడపగడపకు అందేలా చూస్తా

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌను



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రజలకు ఇచ్చిన హామీలు , ఆరు గ్యారంటీ స్కీములు ప్రతి గడపగడపకు అందేలా చూస్తానని, ఆలేరు శాసనసభ్యులు బీర్ల. ఐలయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆలేరు ప్రజలు మార్పు కోరుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మిచ్చిన తల్లి సోనియా గాంధీ అని , ఆమె రుణం తీర్చుకుంటామన్నారు. ఆలేరు ప్రజల ఆశీస్సులు చరిత్రలో లిఖించే విధంగా 50 వేల ఓట్ల మెజార్టీ తనకు అందించారని, ఇంత పెద్ద ఆదరణ ని నేను కలలో కూడా ఊహించలేదని అన్నారు. ఆలేరు నియోజకవర్గం ప్రజలు సేవ చేసేందుకు తనకు ఒక అవకాశం ఇచ్చారని, సేవ చేస్తానని గ్రామ గ్రామాన, గడప గడపకు మాటిచ్చానని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సాక్షిగా అమలు చేస్తానని చెప్పారు. ప్రజలు తనకు మెజార్టీ ఇచ్చినందుకు గర్వపడుతున్ననని చెప్పారు. గతంలో వచ్చిన మెజార్టీల కంటే జిల్లా, రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో 50వేల మెజార్టీ వచ్చిందని,అలేరు ప్రజల ఆశీర్వాదంగా భావిస్తున్నానన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కంకన బద్దున్నయి పనిచేస్తానన్నారు. రానున్న రోజులలో బీర్ల ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో అంబిలైన్సులు ఏర్పాటు చేస్తూ , గ్రామాలలో మరింత విస్తృతంగ సేవలు అందిస్తానన్నారు. నాకు ఇంత గొప్ప అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజలకు ,కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులకు , కార్యకర్తలకు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నన్నారు.



మొక్కు చెల్లించుకున్న వేముల వీరేశం అభిమాని

నవతెలంగాణ-రామన్నపేట

నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వేముల వీరేశం గెలిస్తే తలనీనాలు ఇస్తానని మొక్కుకున్న మినుముల సందీప్ ఈ ఎన్నికల్లో వేముల వీరేశం అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో సోమవారం సోమవారం వలిగొండ మండలం లోని వేములకొండ గుట్టపై ఉన్న శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తలనీలాలు సమర్పించి, మొక్కు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తన అభిమానాన్ని చాటుకున్నారు.

నవతెలంగాణ

హ్యాట్రిక్ సాధించిన జగదీశ్‌రెడ్డి



- అభ్యర్థులకు పోలైన ఓట్లు

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్గొండ జిల్లాలో బిఆర్ఎస్ కు వ్యతిరేక గాలి వీచినప్పటికీ సూర్యాపేట లో మాత్రం గుంటకండ్ల జగదీష్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యే గా గెలిచి హ్యాట్రిక్ సాధించారు.ఈ క్రమంలో అభ్యర్థుల మధ్య కొనసాగిన ఓట్ల లెక్కింపు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి రౌండ్ రౌండ్ లోను తన ఆధిక్యతను నిలుపుకొని మూడోసారి విజయం సాధించారు.

గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి కి ఒకటవ రౌండ్ 4386, రెండవ రౌండ్ 4465, మూడవ రౌండ్ 4467, నాలుగో రౌండు 4012, ఐదవ రౌండ్ 3863, ఆరో రౌండు 3802, ఏడవ రౌండ్ 2288, ఎనిమిదవ రౌండ్ 3617, తొమ్మిదవ రౌండ్ 3417, పదోవ రౌండు 3877, 11వ రౌండ్ 3880, 12వ రౌండ్ 4040, 13వ రౌండ్ 3832, 14వ రౌండు 4286, 15వ రౌండ్ 4280, 16వ రౌండ్ 3959, 17వ రౌండ్ 3303, 18వ రౌండ్ 3579, 19వ రౌండ్ 3874, 20వ రౌండ్ 1026, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 703 ఓట్లతో కలుపుకొని మొత్తం,మొత్తం ఓట్లు 75,136 వచ్చాయి.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి....

ఒకటవ రౌండ్ 4418, రెండవ రౌండ్ 3805, మూడో రౌండ్ 3512, నాలుగవ రౌండ్ 2938, ఐదవ రౌండ్ 3047, ఆరవ రౌండ్ 2909, ఏడవ రౌండ్ 2282, ఎనిమిదవ రౌండ్ 3235, తొమ్మిదవ రౌండ్ 3287, పదవ రౌండ్ 3464, 11వ రౌండ్ 3520, 12వ రౌండ్ 3685, 13వ రౌండ్ 4192, 14వ రౌండ్ 4094, 15వ రౌండ్ 4029, 16వ రౌండ్ 3514, 17వ రౌండ్ 3618, 18వ రౌండ్ 4008, 19 రౌండ్ 4137, 20వ రౌండ్ 991, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1846 ఓట్లతో కలుపుకుని మొత్తం ఓట్లు 70,531 వచ్చాయి.

బీజేపీ పార్టీ అభ్యర్థి
సంకినేని వెంకటేశ్వరరావు...

ఒకటో రౌండ్ 1579, రెండవ రౌండ్ 1065, మూడవ రౌండ్ 2241, నాలుగో రౌండ్ 2027, ఐదో రౌండ్ 2537, ఆరో రౌండ్ 2377, ఏడవ రౌండ్ 2942, ఎనిమిదవ రౌండ్ 2873, తొమ్మిదవ రౌండ్ 2900, పదవ రౌండ్ 2,438, 11 రౌండ్ 1980, 12వ రౌండ్ 1314, 13 రౌండ్ 1682, 14వ రౌండ్ 1683, 15వ రౌండ్ 1597, 16 రౌండ్ 2480, ఏడవ రౌండ్ 1768, 18 వ రౌండ్ 1850, 19వ రౌండ్ 2286, 20వ రౌండ్ 453, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 326 ఓట్లతో కలుపుకొని మొత్తం ఓట్లు 40398 వచ్చాయి.

బీఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ కు మొత్తం 20 రౌండ్లలో కలిపి మొత్తం ఓట్లు 13,905 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులు మర్రి నెహమియాకు 1072, మారం వెంకటరెడ్డికి 961, కందుల మురళికి 679, ధరావత్ వెంకటేష్ కు 542, మట్టపల్లి లింగయ్యకు 432, చెరుకు కిరణ్ కుమార్ కు 404, చామకూరి నరసయ్యకు 391, ముప్పాని లింగారెడ్డికి 262, లింగిడి వెంకటేశ్వర్లు కు 235, షిలోజు రాజశేఖర్ కు 221, కొత్తపల్లి రేణుకకు 185, యాతాకుల ఈశ్వర్ కు 178, ఏం సి పీఐ యు వరి కుప్పల వెంకన్న 120, కిరణ్ వంగపల్లి కి 075, తార్ల ఆంజనేయులుకు 073, బహుజన ముక్తి పార్టీ పల్లేటి రమేష్ కు 71, నోటా కు 774 ఓట్లు పడ్డాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు టిఆర్ఎస్ కు 703, కాంగ్రెస్ కు1852, బిజెపికి 335, బీఎస్పీకి 171, ఇతరులకు 21 ఓట్లు పడ్డాయి.

ప్రజలు మార్పు కోరుకున్నారు

- నాయకులు కార్యకర్తలు కన్నీటిపర్యంతం
- కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అభినందనలు
- ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటాం
- పదేండ్లు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు
- భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకున్నారని వారి తీర్పును గౌరవిస్తున్నామని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి తెలిపారు సోమవారం స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు నవంబర్ 30న ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని తెలిపారు భువనగిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీలకతీతంగా పనిచేయాలన్నారు 2014 18లో భువనగిరి నియోజకవర్గం లో అభివృద్ధి చేసే అవకాశం తనకు ప్రజలు ఇచ్చారని తెలిపారు ప్రభుత్వ సంక్షేమం ఇంటింటికి తీసుకుపోయినానని తెలిపారు. పదేండ్లు అవకాశం ఇచ్చారని వేరే వాళ్లకు అవకాశం ఇవ్వాలని వారు కోరుకున్నట్టు తెలిపారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి రెండుసార్లు ఓడిపోయాడని ప్రచారం క్షేత్రస్థాయి వరకు వెళ్లిందని అతను ఒకటేసారి ఓడిపోయారని తెలిపారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి కండ్లరా చూశారని అబూత కల్పన కాదన్నారు. ప్రజలు బాగుండాలని అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తను ఎన్నికైన తర్వాత భువనగిరి నియోజకవర్గంలో కలిసి మెలిసి ఉండడం చూసి ఈ పార్టీ ఆ పార్టీ అని భేదం లేకుండా వారికి కష్టం వచ్చినప్పుడు ఆదుకున్నానని తెలిపారు .వారు సూచించిన సూచనలను పరిగణనలో తీసుకొని అభివృద్ధికి ముందుకు నడిచానన్నారు .శాంతియుతమైన భువనగిరి నియోజకవర్గం అలజడులు లేకుండా చేశానన్నారు. ముందస్తుగా ఎగ్జిట్ పోల్ చెప్పినా తను ఓటమి నుండి చేరుకోలేదని తెలిపారు. దళిత బంధువు, ఒకటి రెండు పథకాలు ఇబ్బందులు కలిగించాయన్నారు, త్రిబుల్ ఆర్ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమన్నారు. తను ప్రజల పక్షాన నిలబడి మార్పు చేయాలని డిమాండ్ చేసినట్టు తెలిపారు. కానీ ప్రతిపక్షాలు దాన్ని భూతద్దంలో చూయించి తనే త్రిబుల్ ఆర్ తీసుకొచ్చినట్టు పలువురు ఆరోపణలు చేశారని తెలిపారు. ఆ విషయం ప్రజలు ఆందోళన చేసిన తర్వాత తను అధికారులను అడిగినట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పిన ప్రజలు అర్థం చేసుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి జగదీశ్‌రెడ్డి ఎమ్మెల్యేకు ఈ విషయం తెలియదని ఇందులో ప్రతిపక్షాలు ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని చెప్పినా ప్రజలు అర్థం చేసుకోలేదని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఎలాంటి అవినీతి, అక్రమాలు పాల్పడకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. తను ఓడిపోయిన ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానని వివరించారు. విలేకరులు ఎంపీగా పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు సమాధానం ఆ విషయం ఆలోచించలేదని అధిష్టానం నిర్ణయం మేరకు పనిచేస్తానని తెలిపారు. కార్యకర్తలు నాయకులు అహర్నిశలు తన గెలుపు కోసం కృషి చేశారని , వారికి రుణపడి ఉంటానన్నారు.

కన్నీటి పర్యంతం

విలేకరుల సమావేశం జరుగుతున్నంతసేపు కొందరు నాయకులు, కార్యకర్తలు కన్నీటి పర్యంతమయ్యారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఒక్కసారిగా ఏడుపులు వినిపించాయి. నాయకులు మీద పడి, అదేవిధంగా ..మహిళా నాయకురాళ్లు కాళ్ల మీద కూర్చొని చేతులు జోడించి ఇంత మంచి నాయకుని కోల్పోవడం భువనగిరి ప్రజలు తమ చేసుకున్న దురదృష్టమని ఊపిరి బిక్కబట్టి ఏడ్చారు. ఈ సన్నివేశం చూసిన వారికి ఒక్కసారిగా మౌనం ఆ ప్రాంతమంతా ఉండిపోయింది. పలువురు నాయకులు, కార్యకర్తలు ఏడుపును ఆపుకోలేక పోయారు. మరికొందరు ఏడుపులు దిగమింగుతూ దూరంగా తలదించుకొని చేతులు కట్టుకొని మౌనంగా ఉండి పోయారు.

వేద పండితుల ఆశీస్సులు పొందిన జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



శాసన సభ్యులుగా ఎన్నికైన గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సోమవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించి వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. ఎన్నికలకు ముందు నామినేషన్ పత్రాలను శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించడం గెలిచిన అనంతరం స్వామి వారిని దర్శించి స్వామి వారి ఆశీస్సులు పొందడం ఆనవాయితీగా వస్తున్నది. ఫలితాలు వెలువడిన తదనంతరం వరుసగా మూడవసారి గెలుపొందిన జగదీశ్ రెడ్డి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేయగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, శ్రీహరి ఆచార్యులు సంకర్షణాచార్యులు ఫణికుమార్ ఆచార్యులు ,ఆలయ కార్య నిర్వహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి సిబ్బంది శ్రీనివాసాచార్యులు, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నిర్ణయాన్ని శిరసా వహిస్తా

- నైతికంగా విజయం నాదే
- ఆరు గ్యారంటీల అమలుకు కృషి
- మాజీ మంత్రి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రజల నిర్ణయాన్ని శిరసా వహిస్తానని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తన నివాసంలో మీడియా తో మాట్లాడారు. ప్రజలకు డబ్బు, మద్యం వివిధ ఆశలు చూపి ఓట్లు సంపాదించుకున్నాయని నైతికంగా విజయం తనదేనని ఆయన తెలిపారు. స్వల్ప ఆధి క్యంతో ఓటమి చవి చూసినప్పటికీ ప్రజల మధ్యలో ఉండి పని చేస్తానన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రక టించిన ఆరు గ్యారంటీల అమలుకు చిత్త శుద్ధితో ముందుకు సాగి అమలు చేస్తామన్నారు. రాష్ట్రమంతా తమ పార్టీని గెలిపించి విజయాన్ని ప్రజలు అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి సూర్యాపేటలో కార్యకర్తలు అధైర్య పడవద్దని కోరారు. తాను ఇక్కడే ఉండి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. తనకు ఓట్లు వేసి ఆదరించిన సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన కోసం రేయింబవళ్లు శ్రమించిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- చైర్ పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మినారాయణ

నవతెలంగాణ- కోదాడరూరల్



పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి అని మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డ్ లో జరుగుతున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించవలసినది గా కాంట్రాక్టర్ ను, సరైన పర్యవేక్షణ చేయవలసినది గా మునిసిపల్ సిబ్బంది నీ ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ వలన ఆగిపోయిన పనులను వేగవంతం చేసి పట్టణం లో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సామినేని నరేష్, మునిసిపల్ ఏఈ అంజలి, వర్క్ ఇన్స్పెక్టర్ తనీష్, కాంట్రాక్టర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ డబ్బులు కాజేసిన పంచాయతీ కార్యదర్శి, పోస్టాఫీస్ ఉద్యోగి

- డబ్బులు చెల్లించాలంటూ నమిల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట వృద్ధుల నిరసన

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన పదిమందికి పైగా వృద్ధాప్య పెన్షన్ దారుల డబ్బులను గ్రామపంచాయతీ కార్యదర్శి, అదే గ్రామానికి చెందిన పోస్ట్ ఆఫీస్ ఉద్యోగిలు కలసి కాజేశారు. సోమవారం బాధితులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పడికాపులు కాస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. పెన్షన్ డబ్బులు రాలేదంటూ, సెలవుల్లో ఉన్నామంటూ సదరు ఇద్దరు వ్యక్తులు పెన్షన్ దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంపై పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి తరుణ్ ను వివరణ కోరగా త్వరలో డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. కాగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి ఇద్దరు కలిసి మృతి చెందిన వారి డబ్బులను కూడా డ్రా చేసి ఉన్నతాధికారులను ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు గ్రామస్తులు చెప్పారు. చర్యలు తీసుకోవాలని పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరుగుదిండ్ల యాదమ్మ, పోతర్ల రాములమ్మ, మొర్రి పుల్లమ్మ రాజమ్మ, డేంకేనా ఆగమ్మ, కల్లూరి భాగ్య, నీల లచ్చమ్మ, రాపోలు సుగుణమ్మ, అరె నారాయణ, సూదం పొచ్చయ్య పీడిశెట్టి లక్ష్మయ్య, కొండూరు సతమ్మ మ్యాకల రాములమ్మ. మ్యాక నర్సింహారెడ్డి, పోతర్ల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.